మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

ప్రజావాణి దరఖాస్తులకు సకాలంలో పరిష్కారం చూపాలి

నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట టౌన్,అక్టోబర్ 14 ప్రభాతవార్త : ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ హాలులో జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చి అందించిన ప్రజా వినతులు, ఫిర్యాదులను ట్రైనీ కలెక్టర్ గరిమ నరులతో కలిసి ఆమె స్వీకరించారు. ప్రజావాణిలో భూ సమస్యలు, ఇతర సమస్యలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని, స్వీకరించిన వాటిలో ప్రాధాన్యతను సత్వరమే కొన్నింటిని పరిష్కరించారు. వివిధ శాఖలకు చెందిన ఆర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. కాగా సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమానికి 30 ఆర్జీలు వచ్చినట్లు కలెక్టరేట్ ప్రజావాణి సిబ్బంది తెలిపారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

ప్రభుత్వాసుపత్రి కోసం స్థలం పరిశీలన

కొత్తకోట అక్టోబర్ 14 ప్రభాతవార్త : కొత్తకోటకు ఇటీవల నూతనంగా మంజూరైనా 50 పడకల హాస్పిటల్ నిర్మాణానికి సోమవారం దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి తహశీల్దార్ వెంకటేశ్వర్లుతో కలిసి పరిశీలించారు. కొత్తకోటలోని తహశీల్దార్ కార్యాలయం పక్కన ఉన్న కాళీ స్థలాన్ని పరిశీలించారు. దాదాపు ఎకరన్నార స్థలం ఉందని అందులో ప్రభుత్వ హాస్పిటల్ నిర్మాణానికి అనువుగా ఉంటుందని పట్టణ ప్రముఖులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకోచ్చారు. రోజు రోజుకు విస్తరిస్తూ కొత్తకోట మున్సిపాలిటీకి 50 పడకల హాస్పిటల్ కచ్చితంగా ఉంటుందని స్థల పరిశీలన అనంతరం హాస్పిటల్ కచ్చితంగా అవసరం ఉంటుందని స్థల పరిశీలన అనంతరం హాస్పిటల్ నిర్మాణం చేపడుతామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్,సీడీసీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి బోయేజ్,కృష్ణారెడ్డి,సీనియర్ నాయకులు రావుల కర్ణాకర్ రెడ్డి,మండల అధ్యక్షులు బిచుపల్లి, సాయిలు యాదవ్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోటలో స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

ప్రజావాణి దరఖాస్థులను సత్వరమే పరిష్కారం చూపాలి

గద్వాల, అక్టోబర్ 14 ప్రభాతవార్త: ప్రజావాణి కార్యక్రమానికి ప్రధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధికారులకు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 20 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు సమర్పించిన దనఖాస్తులను అదనపు కలెక్టర్లు ఫిర్యాదుదారులు సమర్పించిన దరఖాస్తులను అదనపుకలెక్టర్లు నర్సింగ రావు, లక్ష్మీనారాయణతో కలసి కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన ఆర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్థులను కలెక్టర్ సంతోష్, అదనపు కలెక్టర్‌లు

ఖిల్లాలో పట్టుకున్న రేషన్ బియ్యం

యజమానిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసిన పోలీసు అధికారులు

ఖిల్లాగణపురం అక్టోబర్ 14 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని దివ్య నవ్య రైస్ మిల్ కు సోమవారం తెల్లవారుజామున మహబూబ్‌నగర్ లోని వీరన్న పేట నుండి కొల్లూరు రాజు వెంకటేశులు మారుతి వ్యాన్ లో రేషన్ బియ్యం మిల్లులోకి తరలిస్తుండగా వనపర్తి నుండి వచ్చిన సిసిఎస్ పోలీసులు సమీపంలో కాపుకాసి పట్టుకున్నారు. రేషన్ బియ్యం సరఫరా చేసిన నిందుతులతో పాటు మిలు ్లయజమానిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు. ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహశీల్దార్ నందకిషోర్ రైస్ మిల్ చేరుకొని పంచనామా నిర్వహించారు. మిల్లులో గోనెసంచుల్లో నింపిన 19 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుబడినయని మారుతీ వ్యాన్‌తో పాటు సరఫరా చేసిన రాజు,వెంకటేష్ మిల్లు యజమానిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పట్టుబడిన రేషన్ వనపర్తికి తరలిస్తున్నట్లు డిజి తెలిపాడు డీటీతో పాటు హెడ్ కానిస్టేబుల్ బొట్టు శీను తదితరులు ఉన్నారు.

రైస్ మిల్లులో పట్టుబడిన రేషన్ బియ్యంతో పాటు వ్యాన్ ను స్వాధీనం చేసుకున్న ఎన్ఫోర్స్మెంట్ అధికారులు

వాగునే దారి మళ్లించారు..!

- రెండెకరాల ప్రభుత్వ భూమిలో వరిసాగు..
- చర్యలు తీసుకోవాలని భైరంపల్లి గ్రామస్తుల ఫిర్యాదు

జడ్చర్ల, అక్టోబర్ 14, ప్రభాతవార్త: దుందుభి వాగును దారి మళ్లించి ఏకంగా రెండెకరాల ప్రభుత్వ భూమిలో వరి సాగు చేశారంటూ భైరంపల్లి గ్రామస్తులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళ్తే..జడ్చర్ల మండలంలోని భైరంపల్లి గ్రామంలోని గుట్ట వెనకాల నుంచి దుందుభి వాగు పారుతుంటుంది. అయితే వాగును ఆనుకొని సర్వే నెంబర్ 1,2లో ప్రభుత్వ ఉండగా దుందుభిని దారి మళ్లించి సుమారు రెండెకరాల్లో గ్రామానికి చెందిన గొడుగు ఆంజనేయులు వరి సాగు చేశారంటూ సోమవారం మహబూబ్‌నగర్ కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఇదే విషయమై గ్రామస్తులు అడుగగా నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నాడని, ఇట్టి ప్రభుత్వం భూమిని అధికారులు సర్వే చేసి పరిరక్షించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. వాగుకు అడ్డంగా మట్టితో కట్ట వేసి దారి మళ్లించడంతో కింది పొలాల వారికి నీళ్లు పారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా కాపాడాలని గ్రామస్థులు కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో బీ.రమేశ్, కే.శివ, నాని, కల్యాణ్, రాజు తదితరులు ఉన్నారు.



ప్రభుత్వ భూమిలో సాగు చేసిన వరి

ప్రధాన మంత్రి భీమా యోజన అమలుపై

బ్యాంకర్లు నిర్లక్ష్యం..

- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అధికారులు, బ్యాంకర్లు పకడ్బంధీగా అమలు చేస్తేనే ప్రజలకు లబ్ధి చేకూరుతుంది : వనపర్తి జిల్లా దిశ చైర్ పర్సన్ , నాగర్‌కర్నూల్ ఎంపి డా.మల్లు రవి
- ఈ సమావేశంలో పాల్గొన్న, ఎమ్మెల్యేలు తూడి మేఘారెడ్డి, మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

సమావేశంలో మాట్లాడుతున్న పార్లమెంట్ సభ్యులు మల్లు రవి

వనపర్తి ప్రతినిధి అక్టోబర్ 14 ప్రభాతవార్త : పేదల అభ్యున్నతి, సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం చట్ట సభల్లో బిల్లు పెట్టి అమలు చేస్తున్న ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి,ప్రధాన మంత్రి సురక్ష యోజన, ఆటల్ భీమా యోజన వంటి ముఖ్యమైన పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించకుండా లక్ష్యం సాధించడంలో బ్యాంకర్లు నిర్లక్ష్యం వహిస్తున్నాయని వనపర్తి జిల్లా దిశ కమిటీ చైర్ పర్సన్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా మల్లు రవి అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ,పరిరక్షణ కమిటీ (దిశ) సమావేశం నిర్వహించగా డా.మల్లు రవి అధ్యక్షత వహించారు. ఈ సమీక్ష సందర్భంగా మొదటగా బ్యాంకర్ల ద్వారా నిర్వహిస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు వాటి లక్ష్య సాధనపై సమీక్ష నిర్వహించారు. ఒక్కో బ్యాంకుకు నిర్దేశించిన లక్ష్యాలు,సాధించిన అంశాలపై లీడ్ బ్యాంక్ మేనేజర్, బ్యాంక్ మేనేజర్ లను వివరాలు అడిగారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకానికి కేవలం సంవత్సరానికి 430 కడితే 2 లక్షల జీవిత భీమా వస్తుందని, అదే ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకంలో సంవత్సరానికి కేవలం 20 రూపాయలు చెల్లిస్తే ప్రమాదం జరిగినప్పుడు పాక్షిక అంగవైకల్యం ఏర్పడితే ఒక లక్ష రూపాయలు, శాశ్వత అంగవైకల్యం ఏర్పడితే 2 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ వస్తుందన్నారు.అటల్ భీమా యోజన పెన్షన్ స్కీం కింద నెలకు రూ 300/- చెల్లిస్తే 60 సంవత్సరాల తర్వాత నెలకు 5000 రూపాయల పెన్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇంత ముఖ్యమైన భీమా పథకాలను ప్రజలకు చెరవేయడంలో బ్యాంకులు పూర్తిగా నిర్లక్ష్యం వహించాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కో బ్యాంకు ఒక్కరూ, ఇద్దరు రెండంకెల సంఖ్యలో భీమా చేయించారని వాటిని రెన్యువల్ వచ్చేసరికి జీరో అయ్యిందని అన్నారు. ఇంత నిర్లక్ష్యం ఏమిటని బ్యాంకర్లను ప్రశ్నించారు. ముద్ర రుణాలు, టర్మ్ లోన్, ప్రయారిటీ సెక్టార్,నాన్ ప్రయారిటీ సెక్టార్ వారీగా ఇవ్వాల్సిన రుణాలు సైతం నిర్దేశించిన లక్ష్యాలు సాధించలేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. పంట రుణాలు సైతం బ్యాంకర్లు లక్ష్యం మేరకు రైతులకు రుణాలు ఇవ్వడం లేదని అసహనం వ్యక్తం చేశారు. వచ్చే దిశ సమావేశం నాటికి ప్రజలకు అవగాహన కల్పించి లక్ష్యాలు సాధించాలని ఆదేశించారు. రైతులకు లక్ష్యం మేరకు రుణాలు ఇవ్వాలని యువతకు, మహిళలకు స్వయం ఉపాధికి 80 శాతం సబ్సిడీతో 2021-22 లో మంజూరు అయిన రుణాలు ఇప్పటి వరకు గ్రౌండింగ్ కాకపోవడం పై చైర్ పర్సన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 80 శాతం డబ్బులు ప్రభుత్వం ద్వారా మంజూరూ అయి బ్యాంకుల్లో డబ్బులు మూలుగుతున్న బ్యాంకులు ఇవ్వాల్సిన 20 శాతం ఇవ్వకుండా తాత్సారం చేయడం ఏంటని ప్రశ్నించారు. వారం రోజుల్లో సబ్సిడీ రుణాలు గ్రౌండింగ్ చేయాలని ఆదేశించారు. కొంతమంది బ్యాంక్ మేనేజర్లు సమావేశానికి గైర్హాజరు కావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గైర్హాజరుపై కలెక్టర్‌కు సంజాయిషీ ఇవ్వాలని ఆదేశించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి కొరకు అమలు చేస్తున్న పథకాలను అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా అమలు చేస్తే ప్రజలకు ఫలాలు అందుతాయని సూచించారు. సమాజంలో కుల,మత భేదాభావాలు లేకుండా అందరికీ సమానం అవకాశాలు కల్పించేందుకు రాష్ట్రంలో అంతర్జాతీయ ప్రమాణాలతో 28 సమీకృత గురుకుల పాఠశాలలు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలియజేశారు. అన్ని మతాలు కులాల విద్యార్థులు ఒకేచోట నాణ్యమైన విద్యను అభ్యసించేందుకు ఒక్కోటి 25 ఎకరాల్లో సమీకృత గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. వనపర్తి జిల్లాలోని ప్రస్తుతం ఉన్న అన్ని గురుకుల పాఠశాలలు,వసతి గృహాల్లో విద్యార్థులకు అవసరమైన మేరకు -మిగతా4లో..

ఫిర్యాదుల పరిష్కారం వేగవంతం చేయాలి..

ప్రజావాణిలో మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్రి బోయి

మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబర్ 14 ప్రభాతవార్త : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిరబోయి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 30 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ)లకు ఆర్జీలు సమర్పించారు. కాగా ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కమిషనర్ అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారుల సమన్వయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిలు, మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, విఐపిల నుండి వచ్చిన లేఖలకు సంబంధిత అధికారులు వెంటనే సమాధానం ఇవ్వాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రజావాణి కార్యక్రమం, సిఎం ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులు సమీక్షించారు. పెండింగ్‌లో నున్న దరఖాస్తులు ఆయా శాఖల అధికారులు సత్వరం పరిశీలించి అర్థవంతంగా రిప్లై అందజేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల అమలుకు గ్రామ స్థాయిలో, మున్సిపల్ వార్డు స్థాయిలో కమిటీల ఏర్పాటుకు ప్రతిపాదనలు వెంటనే పంపాలని ఆదేశించారు. గ్రామస్థాయిలో గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ చైర్మన్‌గా, స్వయం సహాయక మహిళా సంఘాల నుండి ఇద్దరు మహిళలు, అభివృద్ధిపై ఆసక్తి కలిగి ఉన్న ముగ్గురు సభ్యులను గ్రామం నుండి నియమించాలని, ఇందులో ఒకరు ఎస్సీ, ఒకరు బిసిలు ఉండాలని, పంచాయతీ కార్యదర్శి కన్వీనర్‌గా ప్రజా ప్రతినిధులతో సంప్రదించి వెంటనే ఏర్పాటు చేయాలని, వార్డు స్థాయిలో వార్డు కౌన్సిలర్ చైర్మన్‌గా, స్వయం సహాయక మహిళా సంఘాల నుండి ఇద్దరు మహిళలు, ముగ్గురు స్థానిక సభ్యులను ఇందులో ఒకరు ఎస్సీ, బిసిలు ఉండాలని వార్డు ఆఫీసర్ కన్వీనర్‌గా కమిటీల ఏర్పాటుకు ప్రతిపాదనలు ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యేలతో సంప్రదించి వెంటనే పంపాలని అన్నారు. జిల్లా ఇంఛార్జి మంత్రి ఆమోదంతో జిల్లా కలెక్టర్ కమిటీల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మండలానికి ఒకటి చొప్పున వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, తర్వాత మిగతా కొనుగోలు కేంద్రాలు వారం రోజుల్లో ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలు, అంగన్‌వాడిలు, కెజిబివిలు, రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థుల్లో కూరగాయల మొక్కలు పెంపకం అవగాహన కలిగించేందుకు జిల్లాలోని 1412 పాఠశాలల్లో ఆకుకూరలు, కాయగూరల విత్తనాల కిట్‌లను ఉద్యానశాఖ ద్వారా జిల్లా కలెక్టర్ ఆయా శాఖల అధికారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మోహన్‌రావు, జడ్పీ సీఈఓ వెంకటరెడ్డి, డిఆర్‌డిఓ నర్సింహులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

వైద్య విద్యార్థుల చేయూత..

రూ.45 వేల ఆర్థిక సాయం అందజేత

మెడీ సర్కిల్ ఫౌండర్‌ను అభినందించిన ఎమ్మెల్యే యెన్నం

మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబర్ 14 ప్రభాతవార్త : నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థిని భాగ్యలక్ష్మి యంబిబిఎస్ చదువుకు వైద్య విద్యార్థులు అండగా నిలిచారు. మహబూబ్‌నగర్ సింహగిరికి చెందిన నిరుపేద నాయీ బ్రాహ్మణ కుటుంబమైన లావణ్య, వెంకటేష్ దంపతుల కుమార్తె భాగ్యలక్ష్మి నీట్ 2024లో ఉత్తమ ర్యాంకుతో సిద్ధిపేటలోని సురభి మెడికల్ కాలేజ్‌లో యంబిబిఎస్ సీటు సాధించింది. యంబిబిఎస్‌లో అడ్మిషన్‌కు రూ. ఒక లక్షా 40 వేలు అవసరం కాగా పూట గడవని తల్లిదండ్రులు అంత పెద్ద మొత్తంలో డబ్బును సమకూర్చే పరిస్థితి లేని విషయాన్ని తెలుసుకున్న పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, జూనియర్ రెడ్‌క్రాస్ సమన్వయకర్త అశ్విని చంద్రశేఖర్ తనయుడు వైద్య విద్యార్థి మెడి సర్కిల్ ఫౌండర్ అశ్విని నవదీప్ తన సహచర వైద్య విద్యార్థుల సహకారంతో రూ. 45 వేల నగదును భాగ్యలక్ష్మికి అందజేశారు. అంతేకాకుండా భాగ్యలక్ష్మి నాలుగేళ్ల ఎంబిబిఎస్ కోర్సుకు అవసరమైన వైద్య పుస్తకాలను తెలుగు రాష్ట్రాలకు చెందిన మెడికల్ ఇన్‌ఫ్లుయెన్సర్‌ల తరపున అందజేస్తామని మెడి సర్కిల్ ఫౌండర్ అశ్విని నవదీప్ తెలిపారు. అదేవిధంగా వైద్య, విద్యప్లాట్ ఫార్మ్‌ల సబ్‌స్క్రిప్షన్‌లు, మెడికల్ కాన్ఫరెన్స్, ఈవెంట్, రిజిస్ట్రేషన్ ఫీజులు సైతం సామాజిక బాధ్యతగా అందజేస్తామని తెలిపారు. ఈ విధంగా పేదింటి బిడ్డ యంబిబిఎస్ చదువుకు వైద్య విద్యార్థులు చేయూతనివ్వడం అభినందనీయమని పలువురు ప్రశంసిస్తున్నారు.

అశ్విని నవదీప్‌ను అభినందించిన ఎమ్మెల్యే యెన్నం...

భాగ్యలక్ష్మి యంబిబిఎస్ చదువుకు చేయూతనిచ్చేందుకు ముందుకు వచ్చిన వైద్య విద్యార్థులను మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అభినందించారు. భాగ్యలక్ష్మి ఆర్థిక కష్టాలను గుర్తించి సహచర వైద్య విద్యార్థుల సహకారంతో రూ. 45 వేల నగదును

నవదీప్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

సమకూర్చి అందజేయడంలో ప్రధాన పాత్ర పోషించిన వైద్య విద్యార్థి, మెడి సర్కిల్ ఫౌండర్ అశ్విని నవదీప్‌ను ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా శాలువాతో సత్కరించి అభినందించారు. హన్మకొండలోని యంబిబిఎస్ ఫైనల్ ఇయర్ చదువుతున్న అశ్విని నవదీప్ తన వైద్య విద్యను అభ్యసిస్తున్న మిత్రులతో కలిసి పేదింటి బిడ్డకు చేయూతనివ్వడం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా సామాజిక స్పూర్తి కలిగిన అశ్విని నవదీప్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్, రెడ్‌క్రాస్ చైర్మన్ లయన నటరాజ్, వైస్ చైర్మన్ డా. శామ్యుల్, రాష్ట్ర మేనేజింగ్ కమిటి సభ్యులు లయన్ రమణయ్య, మేనేజర్ నరసింహ, నవదీప్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

ప్రజావాణిలో పురుగుల మందు తాగి

రైతు ఆత్మహత్యాయత్నం..

- అడ్డుకొని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్న పోలీసులు .. 4లో..
- అధికారులకు మోర పెట్టుకున్న పట్టించుకోలేదని మా భూమి మాకు ఇప్పించండని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ రైతు పరశురాముడు
- ప్రజావాణిలో ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించడం ఇది రెండో సారి..!

గద్వాల కలెక్టరేట్ ఎదుట పురుగుల మందు తాగిన రైతు పరశురాముడు, కుటుంబ సభ్యులు, పోలీస్‌లు, ఏఓ

ప్రజల సంతోషమే నా సంతోషం...

- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- రూ.1కోటితో నూతన సీసీ రోడ్లకు భూమి పూజ
- ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 14 ప్రభాతవార్త: నాగ ర్‌కర్నూల్ పట్టణ ప్రజల సంతోషమే నా సంతోషమని ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. సోమవారం పలు వార్డుల్లో నూతన సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం హయంలో ప్రజలను మోసం చేయడానికి గత బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఓట్ల కోసం పలు కాలనీల్లో సీసీ రోడ్లకు ప్రొసిడింగ్ లేకున్న రోడ్లను తవ్వి వదిలి పెట్టారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం -మిగతా4లో..

దేవాలయం నిర్మాణానికి రూ.25వేల విరాళం

గద్వాల, అక్టోబర్ 14 ప్రభాతవార్త: నూతన వాల్మీకి దేవాలయ నిర్మాణానికి సోమవారం రూపాయలు 25 వేలు ఇచ్చినట్లు బీఆర్ఎస్ గద్వాల ఇంచార్జి హన్మంత్ నాయుడు తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా నియోజకవర్గ గద్వాల మండలం బసలచెరువు గ్రామంలో గద్వాల మండలం బసల చెరువు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్నాటువంటి నూతన వాల్మీకి దేవాలయ నిర్మాణానికి, తన వంతు సహాయంగా 25, 000/ రూపాయలను వాల్మీకి కుల పెద్దలకు, కమిటీ సభ్యుల కు నగదును అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, కృష్ణ, వీరన్న, నరసింహులు, చిన్న రాములు, చిన్న వీరన్న, కొళాయి భాస్కర్, మజ్జు నాయుడు, కామేష్, గ్రామ వాల్మీకి నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి దేవాలయం నిర్మాణానికి విరాళం ఇచ్చిన హన్మంత్ నాయుడు

బహుమతులు అందజేసిన గ్రామ పెద్దలు

పెబ్బేరు అక్టోబర్ 14 ప్రభాతవార్త : పెబ్బేరు మండలంలోని బుని యాదిపూర్ గ్రామంలో దున్నరా పండుగ సందర్భంగా బునియాదిపూర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ ప్రీమియర్ లీగ్-7 ఎడిషన్ ఆదివారం ముగిశాయి. పోటీల్లో ఫైనల్లో నందు సూపర్ కింగ్స్ వర్సెస్ హనుమాన్ సూపర్ కింగ్స్ తలబడ్డాయి. విజేతగా హనుమాన్ సూపర్ కింగ్స్ విజయం సాధించింది. మొదటి బహుమతి దాత కాంగ్రెస్ పార్టీ నాయకులు వనం మల్లేష్ యాదవ్ 10016 లను అందించడం జరిగింది. రెండవ బహుమతి దాత బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వనం రాములు యాదవ్ 6000 లను అందించడం జరిగింది. టీషర్ట్స్ దాత కాంగ్రెస్ పార్టీ నాయకులు వజగౌని విజయ్ గౌడ్ అందించడం జరిగింది. కప్స్ శీల్డ్ దాత ఎంఐఎం పార్టీ మండల్ అధ్యక్షులు అఫ్రోజ్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కె నరేందర్, వనం తిరుపతయ్య,ఎస్ బాలరాజ్ యాదవ్ ,కర్ణాకర్ గౌడ్ ,రమేష్ యాదవ్ ,యస్వంత్,సాయి, సాగర్, గ్రామ పెద్దలు ,యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం..

మాజీ ఎంపిటిసి జి.బలరాంరెడ్డి

సభ్యత్వ నమోదు చేస్తున్న దృశ్యం

మక్తల్,అక్టోబర్14 ప్రభాతవార్త: త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో మక్తల్ నియోజకవర్గంలోని అన్ని సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి స్థానాల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవడం ద్వారా నియోజకవర్గంలో మరోసారి బిజెపి సత్తా చాటుదామని మాజీ ఎంపిటిసి బలరాంరెడ్డి అన్నారు. మక్తల్ మండలంలోని గుర్లపల్లిలో 148వ పోలింగ్ బూత్ పరిధిలో సోమవారం బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో కనీసం 200లకు తగ్గకుండా బిజెపి సభ్యత్వాలను నమోదు చేయించాలని కార్యకర్తలకు సూచించారు. ప్రతి ఒక్క కార్యకర్త క్రమశిక్షణ కలిగిన సైనికుడి వలె పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు నరసింహారెడ్డి, పాపిరెడ్డి, శ్రీను, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ హాస్పిటల్‌లో వైద్యురాలు ప్రసవం

శుభాకాంక్షలు తెలుపుతున్న జిల్లా అధికారి

కొత్తకోట అక్టోబర్ 14 ప్రభాతవార్త : కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కమాలొద్దిన పూర్ ప్రాథ మిక ఆరోగ్యం కేంద్రం మెడికల్ ఆఫీ సర్ డా.సౌజన్యలత ప్రసవించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సురక్షితమైన, సాధారణ ప్రసవాలు అని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.జయచంద్ర మోహన్ అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సురక్షితమైన సాధారణ ప్రసవాలు జరుగుతాయని, పెద ప్రజలు అనవసరంగా ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి డబ్బులతో పాటు ఆరోగ్యం పాడు చేసుకోవద్దని అన్నా రు. కమాలొద్దీన్ పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ అయిన డా.సౌజన్యలత గర్భిణీ అయిన తను స్వయంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొత్తకోటలో చేరి సోమవారం పండంటి బిడ్డను జన్మనిచ్చినట్లు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బిడ్డకు జన్మనిచ్చిన డా.సౌజన్యలత ఒక రోల్ మోడల్ గా నిలిచిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కొనియాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొత్తకోట చేరుకొని తల్లి బిడ్డలను పలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో అవసరం ఉన్న లేకున్నా సీజేరియన్ అని ఇతరత్రా కారణాలు చూపించి సురక్షితమైన పద్ధతిలో సాధారణ ప్రసవాలు జరిపిస్తారని ఆయన వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అనుభవజ్ఞులైన వైద్య సిబ్బంది ఉండటం వల్ల సాధారణ ప్రసవాలు చేయించడానికి ప్రాధాన్యత ఇస్తారు. కాబట్టి ప్రతి గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగే విధంగా చూడాలని సూచించారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి..

డిఫెన్స్ లీగల్ ఎడ్ కౌన్సిల్ జి.ఉత్తరయ్య

వనపర్తి టౌన్ అక్టోబర్ 14 ప్రభాతవార్త : జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ ఆధ్వర్యంలో 2024 సవాయిగూడెం గ్రామంలో వనపర్తి జిల్లా న్యాయ విజ్ఞానసదస్సు నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమంలో లీగల్ ఎడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి.ఉత్తరయ్య మాట్లాడుతూ నిషేద భూములు,లావుని పట్టా భూముల చట్టాలపై, మోటార్ వెహికల్స్ చట్టాలపై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు తన యొక్క పిల్లలకు వాహనాలు ఇచ్చేటప్పుడు జాగ్రత్త వహించాలాని లేనిపక్షంలో వారిపై క్రిమినల్ కేసులు అయిన తర్వాత ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులు కారు కావున బంగారు భవిష్యత్తును చేతులారా మనమే నాశనం చేసిన వాళ్ళం అవుతాము అని తెలియజేశారు. డిఫెన్స్ కౌన్సిల్ శ్రీదేవి మాట్లాడుతూ సైబర్ క్రైమ్స్ వేక్ అప్ గురించి తెలియజేస్తూ అత్యాశకు పోయి తమ డబ్బులు పోగొట్టుకోకూడదని తెలియజేశారు. నేటి యువత ఆన్లైన్ గేమ్స్ కు బానిసలై తల్లిదండ్రుల వద్ద డబ్బులను తీసుకుని అనేక చెడు అలవాట్లకు పాల్పడి పోగొట్టుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి గ్రామ పెద్దలు లోకదాలత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ సీటును సాధించిన అమరశ్రీ

చిన్నచింతకుంట,అక్టోబర్ 14 ప్రభాతవార్త : మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు నాగరాజు, గురుకుల టీచర్ కళ్యాణిల కుమార్తె అమరశ్రీ అభిజ్ఞాన్ నీట్ 2024 ఆల్ ఇండియా స్థాయిలో ఉమ్మడి ప్రవేశ పరీక్షలో 655 మార్కులతో, స్టేట్ 267వ ర్యాంకును సాధించి ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా మెడికల్ కళాశాలలో మెడిసిన్ సీటును మొదటి రౌండ్‌లోనే సాధించింది. భవిష్యత్తులో డాక్టర్ కావాలని తపనతో కష్టపడి లక్ష్యాన్ని ఛేదించినందుకు తల్లిదండ్రులు, గ్రామస్తులు, స్నేహితులు అమరశ్రీని అభినందించారు. ఈ విద్యా సంవత్సరంలోనే ఇంటర్మీడియట్‌లో కూడా 991 మార్కులు సాధించి స్టేట్ 4వ ర్యాంక్‌ను కైవసం చేసుకున్న అమరశ్రీని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం, పలు ఉపాధ్యాయ సంఘాలు సన్మానించి ప్రశంసించారు.

అమరశ్రీని సన్మానించిన దృశ్యం

దేవరకద్రలో ఘనంగా దుర్గామాత గ్రామోత్సవం

- అశ్వవాహనంపై అమ్మవారి ఊరేగింపు - ముగిసిన దేవిశరన్నవరాత్రి వేడుకలు

దేవరకద్ర,అక్టోబరు 14 ప్రభాతవార్త: దేవరకద్రలో వాసవిమాత అలయంలో దేవిశరన్నవరాత్రి వేడుకల ముగింపు సందర్భంగా ఆదివారం రాత్రి దుర్గామాత గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.దేవిశరన్నవరాత్రి వేడుకల ముగింపు రోజు ఈ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శోభాయమానంగా అలంకరించిన అశ్వవాహనం పై అమ్మవారిని పట్టణ పురవీధులగుండా పెద్ద ఎత్తున ఊరేగించారు.ఈ సందర్భంగా దుర్గామాత అమ్మవారు అలంకరణలో భక్తకోటికి దర్శనమిచ్చారు.అటపాటలతో అమ్మవారి ఊరేగింపును భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.అలాగే అమ్మవారికి ప్రత్యేక అభిషేకం తదితర పూజా కార్యక్రమాలను పూజారి హరిశంకర్‌శర్మ అధ్వర్యంలో నిర్వహించారు.దీంతో వాసవిమాత అలయంలో దేవిశరన్నవరాత్రి వేడుకలు ముగిసాయి.ఈ కార్యక్రమంలో దేవస్థానం దేవస్థానం చైర్మెన్ కల్వకన్నయ్యశెట్టి,గుద్దేటి మంజుల రాణిలతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.అలాగే దేవరకద్రలోని పోచమ్మగుడి వద్ద ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాన్ని కన్నులపండువలా నిర్వహించారు.ఈ సందర్భంగా దుర్గామాత అమ్మవారు అలంకణలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

దేవరకద్రలో బతుకమ్మలతో మహిళలు

దుర్గామాతకు పూజలు చేస్తున్న అర్చకులు

మేధావులు మౌనం వీడాలి..

బిజెపి రాష్ట్ర మేధావుల కన్వీనర్ అహన్య రాజ్ పిలుపు

గద్వాల, అక్టోబర్ 14 ప్రభాతవార్త: మేధావులు మౌనం వీడి దేశ అభివృద్ధికి పనిచేయాలని బిజెపి పార్టీ 10 సంవత్సరాల చేసిన అభివృద్ధి ప్రజల్లోకి తీసుకువెళ్లాలని బిజెపి రాష్ట్ర మేధావుల కన్వీనర్ అహన్య రాజ్ అన్నారు. సోమవారం గద్వాల పట్టణంలోని డికె. బంగ్లా లో జిల్లా మేధావుల కన్వీనర్ పరమేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి పార్టీ 10 సంవత్సరాలలో చేసిన అభివృద్ధి పై సలహాలు, సూచనలపై మేధావుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందిన. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ మేధావుల కన్వీనర్ అహన్య రాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ మేధావుల కన్వీనర్ అహన్య రాజ్ మాట్లాడుతూ, మేధావులు మౌనం వీడి దేశ అభివృద్ధికి పనిచేయాలన్నారు. బిజెపి పార్టీ 10 సంవత్సరాల చేసిన అభివృద్ధి ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపడుతుందని అదేవిధంగా రాబోయే కాలంలో మరింత అభివృద్ధికి మేధావులు సలహాలు, సూచనలు, అవసరమని అన్నారు. 10 సంవత్సరాల కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేసిన కార్యక్రమాలపై సూచనల సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఉపాధి హామీ పథకం రైతులకు అనుసంధానం చేయాలని ఈ డబ్ల్యూ ఏస్ రిజర్వేషన్ పరిశీలించి, ఎస్సిలకు, బీసిలకు న్యాయం జరిగేలా చూడాలని మేధావులు సూచనలు ఇవ్వడం జరిగింది.గత ప్రభుత్వంలో ఆర్మీల శత్రు దేశాలు దాడి చేస్తే తిరిగి దాడి చేయడానికి అధికారులు పర్మిషన్ ఇవ్వడానికి చాలా సమయం తీసుకొని ఉండే వారని, కానీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వచ్చిన తర్వాత మొదటి ప్రాధాన్యత ఆర్మీక ఇచ్చి, లేటెస్ట్ టెక్నాలజి చేసిన పరికరాలు ఇచ్చి వెంటనే ఫైరింగ్ ఆర్డర్స్ ఇచ్చే విధంగా నరేంద్ర మోడీ పనిచేస్తున్నారన్నారు.నరేంద్ర మోడీ ప్రధానమంత్రి హయంలో పనిచేయలేకపోయానని రిటైర్డ్ ఆర్మీ జవాను ఆవేదన వ్యక్తం చేశారు. ఆయుష్మాన్ భారత్ తెలంగాణ రాష్ట్రంలో పగడ్బందీగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, అసెంబ్లీ పోటీ చేసిన అభ్యర్థి బలిగే శివారెడ్డి, జిల్లా మేధావుల కో కన్వీనర్ అనిల్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవదాస్ తదితరులు ఉన్నారు.

బిజెపి మేధావుల సమావేశంలో

మాట్లాడుతున్న రాష్ట్ర కన్వీనర్ అహన్య రాజ్, పాల్గొన్న మేధావులు

మేధావులను ప్రజలే రక్షించుకోవాలి...

ఆత్మకూరు అక్టోబర్ 14 ప్రభాతవార్త : దేశవ్యాప్తంగా ప్రజల గొంతుక ఈ ప్రశ్నిస్తున్న మేధావులను ప్రజలే రక్షించుకోవాలని వామపక్ష పార్టీ నేతలు పిలుపునిచ్చారు. సోమవారం రోజు ఆత్మకూర్ పట్టణంలోని గాంధీ చౌరస్తాలో ప్రొఫెసర్ సాయిబాబా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, సిపిఎం జిల్లా నాయకులు మహమూద్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ప్రసాద్ తదితరులు మాట్లాడుతూ ఈ దేశంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడే వారిని బిజెపి ప్రభుత్వం పథకం ప్రకారం దేశద్రోహం కేసులు మోపి హత్యలు గావిస్తుందని వారు తీవ్ర స్థాయిలో ఆరోపించారు. సాధారణ రైతు కుటుంబంలో జన్మించి ప్రొఫెసర్ గా దేశంలోని పలు విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న సాయిబాబాను నక్సలైట్లతో సంబంధాలు అంటగట్టి 10 సంవత్సరాల పాటు జీవితం గడిపేయడానికి కారణమైన కేంద్ర హోం మంత్రి అమిత్యాను తక్షణం భద్రత చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా దేశ సంపదను దోచుకుంటున్న పారిశ్రామిక వేత్తలకు అండగా నిలబడుతూ 90 శాతం పేద ప్రజలకు గుదిబండగా మారినకేంద్ర ప్రభుత్వం పై వ్యతిరేకంగా పోరాడేందుకు ప్రజలు సమర్థం కావాలని వారు పిలుపునిచ్చారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మానవ హక్కుల కోసం పోరాడుతున్న మేధావులను రాజ్యహింస ద్వారా మంచి చేయాలని చూస్తున్న విధానాలను మానుకోవాలని లేని పక్షంలో దేశవ్యాప్తంగా వామపక్షాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని వారు హెచ్చారించారు. ఈ కార్యక్రమంలో వామపక్షాల నాయకులు లక్ష్మీనారాయణ శెట్టి నరసింహ శెట్టి , భరత్ , వెంకటన్న, సత్యం, ప్రసాద్, కుతుబ్ తదితరులతో పాటుగా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మకూరులో ప్రొఫెసర్ సాయిబాబా

చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న వామపక్ష పార్టీల నాయకులు

ప్రశ్నించే గొంతుకలపై ఉక్కు పాదం మోపుతున్న పాలకులు

సిపిఐ జిల్లా కార్యదర్శి, విజయరాములు

అమరచింత అక్టోబర్ 14 ప్రభాతవార్త : హక్కులపై ప్రశ్నిస్తున్న మేధా వుల గొంతుకలపై బిజెపి ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతోందని సిపి ఐ జిల్లా కార్యదర్శి కె విజయ రాములు విమర్శించారు. అమరచింత మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ సాయిబాబా ,చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సంద ర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, అమరచింత మండల కార్యదర్శి అబ్రహం, పట్టణ కార్యదర్శి భాస్కర్ మాట్లాడారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బడుగు బలహీన వర్గాల హక్కులకై వామపక్షాలు వామపక్ష భావజాలం గల మేధావులు కవులు కళాకారులు పోరాడుతు న్నారన్నారు. వారిని వామపక్ష తీవ్రవాదులుగా ముద్ర వేసి ఉపాచట్టం కింద జైల్లో పెట్టి వారి చావులకు కారణం కావడం దుర్మార్గమన్నారు. సాయిబాబా ప్రొఫెసర్‌గా సమాజానికి మేధావులను విద్యావంతులను అందించారన్నారు. ఆదివాసీలకు అన్యాయంపై పోరాడాలన్నారు. కోర్టు తీర్పుతో న్యాయం గెలిచి బయటకు వచ్చారనన్నారు. జైలు జీవితం వల్ల తీవ్ర అనారోగ్యం పాలవటంతోనే గుండే పోటుతో మరణించారు అన్నారు. ఇదే పద్ధతిలో వరవరరావును జైల్లో పెట్టారని, పాత్రికేయులు గౌరీ లంకేష్ ను చంపేశారన్నారు. లంకేష్‌ను చంపిన వారిని సన్మానించటం దుర్మార్గానికి పరాకాష్ట అన్నారు.దేశంలో 90 శాతం ఉన్న పేద ప్రజల హక్కులను, బతుకుదెరువును కాలరాస్తూ సంపన్నులు ఆదాని అంబానీ లకు ఊడిగం చేస్తోందన్నారు. అన్యాయమని ప్రశ్నించిన ప్రతి ఒక్కరిని కేంద్ర ప్రభుత్వం తప్పుడు కేసులతో అణచివేస్తుందన్నారు. దీనికి వ్యతిరేకంగా ప్రజల హక్కుల కోసం అన్యాయానికి గురైన అన్ని వర్గాల ప్రజల సంఘటితం కావాలన్నారు. సిపిఐ అమరచింత మండల కార్యదర్శి అబ్రహం, పట్టణ కార్యదర్శి భాస్కర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్, డిహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు రవీందర్, శ్యాంసుందర్, ఎర్రన్న, సౌలు తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ సాయిబాబా

చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

అసంఘటిత కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

అమరచింత అక్టోబర్ 14 ప్రభాతవార్త : దేశంలో వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా కోశాధికారి, రాజు డిమాండ్ చేశారు. సోమవారం అమరచింత మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ దగ్గర ఐఎఫ్‌టియు కార్మిక సంఘాన్ని టియుసిఐ లో విలీనం సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ, దేశంలో వివిధ రంగాలలో 45 కోట్ల కార్మికులు పనిచేస్తున్న కేవలం 6 కోట్ల కార్మికులకు మాత్రమే సంఘటిత రంగంలో పనిచేస్తున్నారని మిగతా 39 కోట్ల కార్మికులు అసంఘటిత రంగంలో పనిచేస్తున్నారని వారికి కనీస వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ఈ ఎస్ ఐ ఈ బి ఎస్ గ్రాడ్యూటీ పెన్షన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఐఎఫ్‌టియు కార్మిక సంఘాన్ని టిఎఫ్‌టియు యూనియన్ విలీన సభ ఈనెల 20న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి కార్మికులు భారీగా హాజరు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు సామెల్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి,కే రాజన్న, భక్తరాజ్ ప్రేమ రత్నం, బాలస్వామి, రామ్ చందర్, జి జిలాని,సత్తన్న ,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 20న జరిగే ఐఎఫ్‌టియు విలీనం సభ పోస్టర్ విడుదల

సామాజిక సమస్యలపై దేవరకద్ర పోలీసుల అవగాహన

దేవరకద్ర,అక్టోబరు 14 ప్రభాతవార్త:దేవరకద్రలో సోమవారం సామాజిక సమస్యలపై పోలీసులు అవగాహన కల్పించారు.స్థానిక పోలీస్‌స్టేషన్‌ఆవరణలో ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఉద్దేశించి ఎస్ఐ నాగన్న ప్రసంగిస్తు సైబర్‌క్రైమ్ సంఘటనల పట్ల ప్రజలు,యువకులు అప్రమత్తంగా ఉండాలన్నారు.తమ పిల్లలను తల్లితండ్రులు జాగ్రత్తగా చూసుకోవానలాన్నారు.పిల్లలు చెడుఅలవాట్లకు దూరంగా ఉండేలా చూడాలన్నారు.ఎవరైన బ్యాంకు నుండి కాల్ చేస్తున్నాము. ఓటిపి చెప్పాలని అడిగితే ఎట్టి పరిస్థితులలో చెప్పరాదన్నారు.చట్టాలలో చాలా మార్పులు వస్తున్నాయి కాబట్టి నమోదయ్యే కేసులకు ఏ శిక్ష పడుతుందో తెలియదన్నారు.కావున ప్రజలు ఎప్పుడు అప్రమత్తంగా ఉండాన్నారు.తమ పిల్లల బంగారు భవిష్యత్తుకు పాటుపడాలన్నారు. పిల్లలు సంపాదించి తెచ్చిపెట్టిన డబ్బులకు ఆశపడి వారి జీవితాలను నాశనం చేయరాదన్నారు.ఈ విషయంలో తల్లి తండ్రులు ఆలోచించాలని ఎస్ఐ నాగన్న సూచించారు.ఈ విషయంలో మీడియా సహకారం కూడ ఎంతైన ఉందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు,నాయకులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఐ నాగన్న

రూ.1881 ధర పలికిన హంస

దేవరకద్ర,అక్టోబరు 14 ప్రభాతవార్త: దేవరకద్ర వ్యవసాయమార్కెట్ యార్డుకు సోమవారం రైతులు 12 కింటాళ్ళ హంస ధాన్యాన్ని విక్రయానికి తీసుకవచ్చారు.వీటికి అత్యధికంగా కింటాల్‌కు రూ.1881 ధర పలికింది.అతి తక్కువగా కూడ అంతే ధర పలికింది.అలాగే 8 కింటాళ్ళ ఆముదాలను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు.వీటికి అత్యధికంగా కింటాల్ ధాన్యానికి రూ. 5901 ధర పలికింది.అలాగే అతి తక్కువగా కూడ అంతే ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

తొగుట వీర క్షత్రియ సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

అమ్మవారికి కృష్ణానది ఒడ్డున పూజలు చేస్తున్న తొగుట వీరులు

పెబ్బేరు అక్టోబర్ 14 ప్రభాతవార్త : పెబ్బేరు పట్టణంలోని తొగుట వీర క్షతియ సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో నవరాత్రులు ముగింపు కార్యక్రమంలో భజన చేసుకుంటూ ఖడ్గాలు పాడుకుంటూ ర్యాలీ నిర్వహించారు. పూజలు ఘనంగా జరిపారు. అనంతరం అమ్మవారిని బీమపల్లి పుణ్యక్షేతం కృష్ణా నది ఒడ్డున అమ్మవారికి జలస్నానం చేపించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొగుట వీర క్షత్రియ సేవా సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా తాన్‌సింగ్ రాజ్ పురోహిత్

తాన్‌సింగ్ రాజ్ పురోహిత్

మక్తల్,అక్టోబర్ 14 ప్రభాతవార్త : అసోసియేషన్ నారాయణపేట జిల్లా నూతన అధ్యక్షుడిగా మక్తల్‌కు చెందిన ప్రముఖ బంగారు వ్యాపారవేత్త తాన్‌సింగ్ రాజ్ పురోహిత్ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం ఆయన మక్తల్ పట్టణంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ద్వారా క్రీడాకారులను తయారు చేస్తూ,వారికి మెరుగైన శిక్షణ ఇచ్చి రాష్ట్ర,జాతీయ స్థాయి పోటీల కు పంపుటకు సంఘం సభ్యుల సహకారంతో కృషి చేస్తానని, సైక్లింగ్ అసోసియేషన్‌కు పూర్తి సహకారం అందిస్తానని ఆయన తెలిపారు. నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా నియమించబడ్డ తాన్ సింగ్ రాజ్‌పురోహిత్‌ను జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం, కోశాధికారి బి.రూప, నిర్వహణ కార్యదర్శులు అమ్రేష్, దామోదర్, రమేష్‌కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

ఆలయంలో అన్నదాన కార్యక్రమం

అమరచింతలో ఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం

అమరచింత అక్టోబర్ 14 ప్రభాతవార్త : అమరచింత మున్సిపల్ కేంద్రంలోని శ్రీకృష్ణ నగర్‌లో శ్రీ కాళికాదేవి ఆలయంలో నవరాత్రుల ఉత్సవాల ముగింపు సందర్భంగా సోమవారం శ్రీ కాళికాదేవి ఆలయంలో శ్రీ దుర్గా మాత కు భక్తులు సమర్పించిన ఒడిబియ్యం సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్, తాటికొండ రమేష్, క్యామ భాస్కర్ ,మాగనూరు రాజు, ఎర్ర సత్యనారాయణ ,హర్ష ,వెంకటేష్, కొట్టం నాగేశ్వర్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా వాసవీ మాత అమ్మవారి ఊరేగింపు

దాండియా ఆడుతున్న మహిళలు

మక్తల్ టౌన్,అక్టోబర్ 14 ప్రభాతవార్త : పట్టణంలో వెలసిన శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 19వ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వాసవిమాత తొమ్మిది రోజులు పూజలు అందుకొన్న అమ్మవారి శోభాయాత్ర అత్యంత వైభవంగా దాండియా నృత్యాలు,బతుకమ్మ పాటలతో, భజనలతో,భక్తి శ్రద్ధలతో అమ్మవారిని పూజించుకుంటూ మక్తల్ పురవీధుల గుండా అంబేద్కర్ చౌక్, ఆజాద్ నగర్ చౌక్, గాంధీచౌక్, బ్రాహ్మణవాడి మీదుగా అంగరంగ వైభవంగా శోభాయాత్ర సాగింది. కార్యక్రమంలో ఆలయ కమిటి ఛైర్మన్ కొత్త శ్రీనివాసరావు గుప్త, కమిటి అధ్యక్షుడు కట్టా సురేష్, స్థానిక ఎమ్మెల్యేలు వాకిటి శ్రీహరి,బాలక్రిష్ణారెడ్డి, కాంగ్రెస్ నేతలు,ఆర్యవైశ్య సంఘం, మహిళా సంఘం యువజన సంఘం సభ్యులు, ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి, మహిళలు, పురుషులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

మెడికల్ సీటును సాధించిన అమరశ్రీ

అమరశ్రీని సన్మానించిన దృశ్యం

చిన్నచింతకుంట,అక్టోబర్ 14 ప్రభాతవార్త : మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు నాగరాజు, గురుకుల టీచర్ కళ్యాణిల కుమార్తె అమరశ్రీ అభిజ్ఞాన్ నీట్ 2024 ఆల్ ఇండియా స్థాయిలో ఉమ్మడి ప్రవేశ పరీక్షలో 655 మార్కులతో, స్టేట్ 267వ ర్యాంకును సాధించి ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా మెడికల్ కళాశాలలో మెడిసిన్ సీటును మొదటి రౌండ్‌లోనే సాధించింది. భవిష్యత్తులోడాక్టర్ కావాలని తపనతోకష్టపడి లక్ష్యాన్ని ఛేదించినందుకు తల్లిదండ్రులు,గ్రామస్తులు,స్నేహితులు అమరశ్రీని అభినందించారు. ఈ విద్యాసంవత్సరంలోనే ఇంటర్మీడియట్‌లో కూడా 991 మార్కులు సాధించి స్టేట్4వ ర్యాంక్‌ను కైవసం చేసుకున్న అమరశ్రీని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం, పలు ఉపాధ్యాయ సంఘాలు సన్మానించి ప్రశంసించారు.

ఆర్ఓబి వంతెన ఏర్పాటు చేయాలి

కొకుంట్ల తహసీల్దార్‌కు గ్రామస్తుల వినతి

తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న కొకుంట్ల గ్రామస్తులు

దేవరకద్ర,అక్టోబర్ 14 ప్రభాతవార్త: పుట్టపల్లి సమీపంలోని గోదాముల వద్ద మూసివేసిన రైల్వే వద్ద ఆర్ఓబి (రైల్వే ఓవర్ బ్రిడ్జ్) వంతెన ఏర్పాటు చేయాలని కొకుంట్ల గ్రామస్తులు మండల తహసిల్దార్‌కు సోమవారం వినతి పత్రం సమర్పించారు. పుట్టపల్లి సమీపంలోని గోదాముల వద్ద ఇదివరకే రైల్వే గేట్ ఉంది. అయితే గత కొన్ని ఏళ్లుగా ఆ రైల్వే గేటును మూసివేశారు. దీంతో రైల్వే గేటు పరిసర గ్రామాల ప్రజల రాకపోకలకు ఇబ్బందికరంగా ఉంది. అంతేకాకుండా మూసివేసిన రైల్వే గేటు సమీపంలో చాలా మంది రైతుల వ్యవసాయ పొలాలు ఉన్నాయి.ఈ పొలాల వద్దకు వెళ్లాలన్నా కూడా రైతులకు మూసివేసిన గేటుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పశువులను తీసుకెళ్లాలన్నా ఎంతో ఇబ్బందికరంగా మారింది. దీంతో మూసివేసిన రైల్వే గేట్ వద్ద ఆర్ఓబి వంతెనను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు తహసిల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

కెఎల్ఐ కాలువలో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

మృతుడు రాము (ఫైల్)

కెఎల్ఐ కాలువలో గల్లంతైన రాము మృతదేహం

బిజినపల్లి,అక్టోబర్ 14 ప్రభాతవార్త: మంగనూరు శివారులో బైక్ అదుపు తప్పి కెఎల్ఐ కాలువలో గల్లం తైన వ్యక్తి శవం సోమవారం లభ్యమైంది. వడ్డెమాన్ గ్రామానికి చెందిన ఈర్ల రాము (32) సొంత బైక్‌పై గౌరారం గ్రామానికి బయలుదేరాడు. మంగనూరు శివారులో ప్రధాన రహదారిపై ఉన్న కెఎల్ఐ కాలువ వద్ద బైక్ అదుపుతప్పి రాము కాలువలో పడిపోయాడు. కెఎల్ఐ కాలువలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో నీటిప్రవాహానికి కొట్టుకుపోయాడు. సంఘటనను గమనించిన చుట్టు పక్కల వాళ్లు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో బైక్‌లో ఉన్న ఆర్సి ఆధారంగా వడ్డెమాన్‌కు చెందిన వ్యక్తిగా గుర్తిం చిన పోలీసులు, కుటుంబీకులకు సమాచారం అందించారు. కాలువ వెంట గల్లంతైన రాము కోసం ప్రయ త్నించిన సమాచారం లభించకపోవడంతో పోలీసులురెస్క్యూ టీంకు సమాచారం అందించారు. సోమవారం ఉదయం నుంచి రెస్క్యూ టీమ్ పోలీసులు కాలువ నీటి ప్రవాహంలో పరిశీలించగా మధ్యాహ్నం రాముశవం లభించింది.మృతదేహాన్ని నాగర్‌కర్నూల్ ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించనున్నట్లు ఎస్సై నాగశేఖర్‌రెడ్డి తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

బాధిత మహిళను పరామర్శించిన అలంపూర్ ఎమ్మెల్యే

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలిని పరామర్శించిన ఎమ్మెల్యే

ఇటిక్యాల,అక్టోబర్14 ప్రభాతవార్త: అలంపూర్ నియోజకవర్గంలోని మానవపాడు మండలం చిన్నపో తులపాడు గ్రామానికి చెందిన ఎస్తేర మ్మ ఈనెల 10వ తేదీన గ్రామంలోని బజ్జీల బండి దగ్గర గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు ఘర్షణ పడడంతో వేడిగా ఉన్న నూనె ఎస్తేరమ్మపై న పడింది. కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న ఎస్తేరమ్మను అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు సోమవారం పరామర్శించి ఘటనకు సంబంధించిన కారణాలను అడిగి తెలుసుకు న్నారు.మనోధైర్యంగా ఉండాలని సూచించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశించారు.

ఎల్ఓసి కాపీలు అందజేసిన ఎమ్మెల్యే: అలంపూర్ నియోజకవర్గంలోని రాజోలి మండలం తుమ్మిళ్ల గ్రామానికి చెందిన వర్షిణి ఆపరేషన్ కొరకు రూ.2 లక్షల ఎల్ఓసి కాపీని కుటుంబ సభ్యులకు అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అందించారు.

ప్రజావాణిలో ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.సీతారామారావు - ప్రజావాణికి 43 ఫిర్యాదులు...

ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న దృశ్యం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 14 ప్రభాత వార్త: నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణికి వివిధ శాఖలకు చెందిన 43 ఫిర్యాదులు వచ్చాయని జిల్లా అదనపు కలెక్టర్ కె.సీతారామారావు తెలిపారు. జిల్లాకు చెందిన ప్రజలు వివిధ ప్రాంతాల నుంచి తమ సమస్యల పరిష్కారానికి ఎంతో నమ్మకంతో ప్రజావాణికి వచ్చి తమ సమస్యలను ఫిర్యాదు రూపంలో మనకు తెలుపుతారని, అందుకు జిల్లాలో ఉన్న ప్రతి అధికారి స్పందించి వారి యొక్క సమస్యలు పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే

వనపర్తి టౌన్ అక్టోబర్ 14 ప్రభాతవార్త: వనపర్తి పట్టణం పాత బజార్ కు చెందిన మహమ్మద్ బురానుద్దీన్ గత కొంతకాలంగా అనారోగ్యానికి గురయ్యారు. నిరుపేద కుటుంబం కావడంతో మెరుగైన చికిత్స కోసం తమకు ఆర్థికపరమైన సహకారం అందించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకురాగా అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బాధితుడికి ప్రభుత్వం తరపున రూ.2 లక్షల 50 వేల విలువ గల ఎల్ఓసి మంజూరు చేయించారు. ఈ సందర్భంగా సోమవారం ఎల్ఓసి ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండీ రహీం సమక్షంలో బాధితుడు బురాద్దీన్ కు అందజేశారు. ఆర్థిక స్తోమత లేని తమ కుంటుంబాన్ని ఆపదలో ఆదుకున్నందున కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

■డీఎస్పీ నల్లపు లింగయ్య

ఫిర్యాదులు స్వీకరిస్తున్న డీఎస్పీ

నారాయణపేట టౌన్,అక్టోబర్ 14 ప్రభాతవార్త: ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని డీఎస్పీ నల్లపు లింగయ్య అన్నారు. సోమవారం డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ ఎన్. లింగయ్య ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 5 మంది బాధితులు డీఎస్పీని కలిసి సమస్యలను తెలిపి ఆర్జీలు ఇచ్చారు. వారి సమస్యలను విన్న డీఎస్పీ సంబంధిత సిఐ, ఎస్సై పోలీస్ అధికారులకు ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడి బాధితుల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు ముందస్తుగా బాధితుల సమస్యలను తెలుసుకుని పరిష్కరించినచో చాలా వరకు జరగబోయే నేరాలను అరికట్టేందుకు ఆస్కారం ఉంటుందని తెలిపారు. బాధితులకు అండగా ఉండి న్యాయ సహాయం అందించడానికి పోలీస్ స్టేషన్ సిబ్బంది కృషి చేయాలన్నారు. బాధితుల ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు చేపడుతున్న దర్యాప్తు పూర్వాపరాలను బాధితులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100కి కాల్‌చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రస్తుతం సైబర్‌నేరాలు పెరుగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలకు కంప్లైంట్ చేయడానికి టోల్ ఫ్రీ నంబర్ 1930 గుర్తుంచుకోవాలని అన్నారు.

నూతన ఉపాధ్యాయులకు సన్మానం

ఉపాధ్యాయులను సన్మానించిన దృశ్యం

నారాయణపేట టౌన్,అక్టోబర్ 14 ప్రభాతవార్త: ఇటీవల వెలువడిన డీఎస్సీ 24 పరీక్షా ఫలితాల్లో దామరగిద్ద మండలంలోని వివిధ గ్రామాల నుంచి విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం జరిగింది. సోమవారం ఎస్ఎఫ్ఐ టిఎస్ యుటిఎఫ్ సంయుక్తంగా నూతనంగా ఎంపిక కాబడిన ఉపాధ్యాయులకు జడ్పీహెచ్ఎస్ దామరగిద్ద పాఠశాల ఆవరణలో అభినందనలు తెలియజేస్తూ సన్మానించారు.ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మోహన్, యుటిఎఫ్ వెంకట్‌నాయక్, టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటి సభ్యులు రఘుపాల్, ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ టిఎస్ యుటిఎఫ్ విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పైన నిరంతరం పోరాడుతున్న సంఘం, అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ అనే లక్ష్యాలతో ముందుకు సాగుతున్నటువంటి సంఘం యుటిఎఫ్ అన్నారు. రాష్ట్రంలో అనేక విద్యారంగ సమస్యలను పరిష్కరించుకుంటూ మేటి సంఘంగా ఉన్నటువంటి అప్రెంటీస్ విధానాన్ని రద్దు చేయించడానికి రాజీ లేని పోరాటం చేసినటువంటి సంఘం అన్నారు. సంఘాల కృషి ఫలితంగానే ఈరోజు నూతన ఉపాధ్యాయులు డైరెక్ట్‌గా స్కేల్‌లను పొందడం జరుగుతుందని తెలిపారు. సామాజిక స్పృహతో సమాజంలో ఉన్నటువంటి బడుగు, బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించడంలో సంఘంలోని ప్రతి కార్యకర్త కృషి చేయడం అభినందించదగిన విషయం అన్నారు. ఎంపికైన నూతన ఉపాధ్యాయులకు కూడా తమ సంఘంలో చేరి సంఘం అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కె. బాలాజీ, కోశాధికారి భీమయ్య, జిల్లా కార్యదర్శి ఎస్.రవికుమార్, నరేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మోహన్, నూతన ఉపాధ్యాయులు వెంకటేష్, వెంకటప్ప, సంధ్య, గోదావరి,అశోక్, బాలు,గోపాల్, చెన్నప్ప, అంజిలప్ప, ఆనందం, శివరాజ్, అఖిల్‌కుమార్, అలీ, నరసింహులు, సౌమ్య, శారద తదితరులు పాల్గొన్నారు.

ఐఎఫ్‌టియు విలీన సభ గోడపత్రిక విడుదల

విలీన సభ గోడపత్రిక విడుదల చేస్తున్న దృశ్యం

నారాయణపేట టౌన్,అక్టోబర్ 14 ప్రభాతవార్త: ఈనెల 20వ తేదీన హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే ఐఎఫ్‌టియు విలీన సభ గోడపత్రికను సోమవారం అప్పిరెడ్డిపల్లి గ్రామంలో పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి బి. నరసింహ, సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ డివిజన్ నాయకులు ప్రశాంత్‌లు మాట్లాడుతూ దేశ జనాభాలో రూ. 45 కోట్ల కార్మికుల్లో కేవలం రూ. 6 కోట్లు మాత్రమే సంఘటిత రంగంలో ఉన్నారు. మిగతా రూ. 39 కోట్లకు పైగా ఉన్న అసంఘటిత కార్మికులు కడు దరిద్రంలో జీవిస్తున్నారు. కనీస వేతనాలు లేవు, ఈఎస్ఐ, ఈపీఎఫ్ గ్రాట్యుటీ పెన్షన్లులేవు, సామాజిక భద్రత లేదు, మొత్తంగా ట్రేడ్ యూనియన్ నిర్మాణమే లేకుండాగాలిలో దీపంలా అభద్రతా జీవితాలు జీవిస్తున్నారన్నారు. కార్మికుల భద్రతకై వచ్చిన భీమా చట్టం ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ ఈఎస్ఐ కార్మికులకు ఎలాంటి ధీమా నివ్వడం లేదు. భవిష్యత్తే లేని కార్మికులకు భవిష్యత్ భద్రత చట్టం (పిఎఫ్) వల్ల ఏం ఉపయోగమో ఆలోచించాలన్నారు. ఈ నెల 20న హైదరాబాద్‌లో జరిగే విలీన సభకు కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టియు నాయకులు బాలు,నరసింహ, కథలప్ప, నాగప్ప, మల్లేష్, లాలు, నగేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సత్వర న్యాయం చేస్తాం

■జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ■ప్రజావాణి కార్యక్రమంలో 08 ఫిర్యాదులు స్వీకరణ



బాధితుల నుండి ఫిర్యాదులను స్వీకరిస్తున్న ఎస్పీ శ్రీనివాస రావు

గద్వాలటౌన్ అక్టోబర్ 14 ప్రభాతవార్త: ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 08 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు స్వయంగా స్వీకరించారు. వారి సమస్యలను సావధానంగా విని అర్జీలను స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాధితులకు ప్రతి సోమవారం అందుబాటులో ఉంటానని, బాధితులు ఎవరైనా తమకు పోలీస్ స్టేషన్ లో న్యాయం జరగలేదని భావించినట్లు అయితే ప్రతి సోమవారం నేరుగా తమని కలిసి ఫిర్యాదు ఇవ్వవచ్చని ఆయన అన్నారు. భూ తగాదాలు, ఆస్థి తగాదాల విషయంలో,చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడటం జరుగుతుందని అన్నారు. ప్రజావాణి ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందిస్తున్నామన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు. వచ్చిన ఫిర్యాదులలో భూ వివాదాలకు సంబంధించి -02 ఫిర్యాదులు, ఇంటి నిర్మాణాన్ని అడ్డుకుంటున్నారు అని -01 ఫిర్యాదు, గొడవలకు సంబంధించి -02, ఇతర అంశాలకు సంబంధించి - 03 ఫిర్యాదులు రావడం జరిగిందన్నారు.

బిసి సమాజ్ పోరాటాల ఫలితమే

తెలంగాణ సమగ్ర కుల గణన జిఓ విడుదలపై బిసి సమాజ్ హర్షం

మాట్లాడుతున్న శ్రీనివాస్ సాగర్

మహబూబ్‌నగర్, అక్టోబర్ 14 ప్రభాతవార్త: బిసి కులగణన చేయడానికి ప్రభుత్వం జిఓను విడుదల చేయడం పట్ల బిసి సమాజ్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బిసి సమాజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా కార్యాలయంలో బిసి సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీనివాస్‌సాగర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కులగణన విషయంలో గత నాలుగు నెలల క్రితం ఓటర్ల జాబితా ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ఆలోచన వచ్చినప్పటి నుండి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా చాలా జిల్లాలలో బిసి సమాజ్ ఆధ్వర్యంలో సభలు, సమావేశాలు పెడుతూ సమగ్ర కులగణనను చేసిన తర్వాతనే స్థానిక సంస్థలకు వెళ్లాలని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. పిసిసి అధ్యక్షుడు హోదాలో మహేష్‌కుమార్‌గౌడ్, బిసి బిడ్డగా ఈరోజు సమగ్ర కులగణన జిఒ జారీ చేయడం వెనక కృషి అపారమని,కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ ఆలోచన విధానానికి రూపకల్పన చేసి, ఆయన హామీని నిలబెట్టుకొని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ సమగ్ర గణన జిఒను విడుదల చేయడం పట్ల బిసి సమాజ్ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో కమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు సారంగి లక్ష్మికాంత్, జాండ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్, సీనియర్ న్యాయవాది మద్దూరి కృష్ణ, పద్మశాలి సంఘం నాయకుడు సుకుమార్, బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ సవారి సత్యం, దేవరకద్ర నియోజకవర్గ బిసి సమాజ్ కన్వీనర్ బి.శేఖర్, బిసి సమాజ్ సభ్యులు తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రీమియం క్రికెట్ లీగ్‌లో ఫ్రెండ్స్ లెవెన్ విజేత

పాన్‌గల్ అక్టోబర్ 14 ప్రభాతవార్త : పాన్‌గల్ ప్రీమియం లీగ్ క్రికెట్ పోటీల్లో మొదటి బహుమతి శివాజీ ఫ్రెండ్స్ లెవెన్ రెండో బహుమతి శివాజీ లెవెన్ సాధించినట్లు నిర్వాహకులు గణేష్ సాయి తెలిపారు. మండల కేంద్రంలో గత మూడు రోజులుగా కీ.శే. తాళ్ల శిరీష జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు సోమవారం ముగిశాయి. మొదటి బహుమతి ఫ్రెండ్స్ లెవెన్ ద్వితీయ బహుమతి శివాజీ లెవెన్ టీంలు గెలుపొందాయి. పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఇన్చార్జి ప్రిన్సిపాల్ సుదర్శన్ రెడ్డి విజేతలకు తాళ్ల శిరీష తండ్రి మాజీ వార్డు సభ్యుడు తాళ్ల సింగోటం అందించిన మొదటి బహుమతి 8 వేలు రెండో బహుమతి 4 వేల చెక్కులను పోటీల్లో గెలుపొందిన విజేతలకు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకు బృందం మాజీ ఉపసర్పంచ్ రామరాజు,నాయకులు నాయకులు హనుమంతు,వెంకటస్వామి ,నారాయణ ,వెంకటేష్ గౌడ్ క్రీడాకారులు పాల్గొన్నారు.

బేకరిని ప్రారంభించిన యూనియన్ బ్యాంక్ మేనేజర్

బేకరిని ప్రారంభిస్తున్న బ్యాంక్ మేనేజర్

చిన్నచింతకుంట,అక్టోబర్ 14 ప్రభాతవార్త: మండల కేంద్రంలో నూతన రాజధాని బేకరీని సోమవారం సిసికుంట బ్రాంచ్ యూనియన్ బ్యాంక్ మేనేజర్ రాజు ప్రారంభించారు. వ్యాపారాలను కొనసాగిస్తూ ఆర్థికంగా ఎదిగేందుకు బ్యాంకు రుణాలు ఎంతగానో దోహదపడతాయని యూనియన్ బ్యాంకు మేనేజర్ తెలిపారు. బ్యాంకు రుణాలు పొందిన వారు సకాలంలో రుణాలు చెల్లిస్తే వ్యాపార వృద్ధికి బ్యాంకులు సహకరిస్తాయని ఆయన తెలిపారు. నూతన బేకరీ యజమాని డి.విజయ్ కుమార్‌ను అభినందిస్తూ ఈ వ్యాపారంలో ముందుకు సాగుతూ ఆర్థికంగా ఎదగాలని మేనేజర్ ఆకాంక్షించారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

చిన్నచింతకుంట,అక్టోబర్ 14 ప్రభాతవార్త: మండలంలోని గూడూరు గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్ల మహెందర్ మృతి చెందడంతో సోమవారం స్థానిక ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి మృతుడు గొల్ల మహెందర్ పార్థివ దేహానికి పూలమాల వేసిఘనంగా నివాళులర్పించారు.మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి భరోసా కల్పించారు. కుటుంబానికి అన్ని విధాలుగా పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. అంత్యక్రియలకు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఎమ్మెల్యే వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

కల్వకుర్తి, అక్టోబర్14 ప్రభాతవార్త: మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టరీత్య కఠిన చర్యలు తప్పవని కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి పేర్కొన్నారు. సోమవారం డ్రంక్ ఆండ్ డ్రైవ్ కేసులో ఓ వ్యక్తిని కల్వకుర్తి కోర్టులో హాజరు పరుచగా జడ్జీ కావ్య సదరు వ్యక్తికి 3 రోజుల జైలు శిక్షతో పాటు 500ల జరిమానా విధించినట్లు ఎస్ఐ మాధవరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. వాహనదారులు నిబంధనలను అతిక్రమించి మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్ట ప్రకారం జైలు శిక్షతో పాటుజరిమానాలు విధించడం జరుగుతుందని హెచ్చరించారు.

32 ఫీట్లకు చేరిన కోయిల్‌సాగర్ నీటిమట్టం

- ఎడమ కాలువ ద్వారా ఆయకట్టుకు నీటిని సరఫరా

దేవరకద్ర,అక్టోబరు14 ప్రభాతవార్త: వర్షాలు తగ్గుముఖం పడటంతో జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగర్‌కు వరద ఉధృతి బాగా తగ్గింది. రోజు రోజుకు ప్రాజెక్టులోకి వచ్చి చేరే నీటి ఉధృతి తగ్గుతుంది. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు.ప్రస్తుతం ప్రాజెక్టులో నీరు 32 ఫీట్లకు వచ్చి చేరింది. వర్షాలు కురవకపోవడంతో ప్రాజెక్టులోకి వచ్చి చేరే అంకిళ్ళ,కోయిలకొండ పెద్దవాగుల నుండి నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరడం తగ్గింది. దీంతో ప్రాజెక్టులో నీటి స్థోమత తగ్గుతూవస్తుంది.ప్రాజెక్టులోకి కొత్తనీరు వచ్చిచేరడంతో కోయిల్‌సాగర్‌కుజలకళ వచ్చింది.జలసవ్వడి మూపరులను మంత్రముగ్ధులను చేస్తుంది.ప్రాజెక్టు నిండుకుండను తలపి స్తుంది. ప్రాజెక్టులో కనుచూపు మేర నీరే కనిపిస్తుంది. ఇది ఇలా ఉండగా ప్రాజెక్టు నుండి ఎడమ కాలువద్వార మాత్రం ఆయకట్టుకు నీటిని సరఫరా చేస్తున్నారు. ప్రాజెక్టులోకి నీరు వచ్చి చేరిందని తెలుసుకొన్న పర్యాటకులు ప్రాజెక్టును చూడటా నికి అధికసంఖ్యలో కోయిల్‌సాగర్‌ను చూడటానికి తరలివస్తున్నారు.

ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

కల్వకుర్తి, అక్టోబర్ 14 ప్రభాతవార్త: కల్వకుర్తి మండలంలోని పంజుగుల గ్రామంలో మహిళలు భక్తి శ్రద్ధలతో సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గౌరమ్మకు పూలతో పూజలు చేసి తంగేడు, చామంతి గునుగు పువ్వులతో రంగులు అద్ది రకరకాల పూలను బతుకమ్మగా పేర్చి భక్తిశ్రద్ధలతో ఘనంగా సద్దుల బతుకమ్మ చుట్టు ఆటపాటలతో బతుకమ్మ ఆడి,పాడి గ్రామంలోని చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో కాలనీ వాసులు దారమోని గణేష్, క్రాంతి కుమార్, శ్రీనివాసులు, దయాకర్, దశరథం, రాజు, వినయ్, సుబ్బు తదితరులు ఉన్నారు.

గ్రామాలపై కార్యదర్శులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి : ఎంపీడీఓ

ఊర్కొండ, అక్టోబర్ 14 ప్రభాతవార్త: గ్రామాలపై కార్యదర్శులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఎంపీడీఓ కృష్ణయ్య అన్నారు. గ్రామాల్లో ప్రజలకు తాగునీరు, పారిశుధ్యంతో పాటు ఇతర సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. సోమవారం మండలంలోని ఊర్కొండపేట గ్రామాన్ని ఎంపీడీఓ కృష్ణయ్య సందర్శించి గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించారు. అనంతరం గ్రామంలోని నర్సరీతో పాటు పాఠశాల ఆవరణలో నాటిన మొక్కలను, పల్లె ప్రకృతివనం, స్మశాన వాటికలను పరిశీలించి పంచాయతీ కార్యదర్శికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎపీఓ నర్సింహ్మలు, పంచాయతీ కార్యదర్శి ఇబ్రహీం తదితరులు ఉన్నారు.

గ్రామ పంచాయతీ కార్యాలయంలో రికార్డును పరిశీలిస్తున్న దృశ్యం

నేడు పోస్టింగ్ ఆర్డర్లు..

◆ ఆపాయింట్‌మెంట్ పొందిన డీఎస్సీ అభ్యర్థులు హాజరుకావాలి ◆ డీఈవో రవీందర్ వెల్లడి

మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 14, ప్రభాతవార్త: డీఎస్సీ -2024లో అపాయింటుమెంట్ పొందిన అభ్యర్థులందరూ మంగళవారం ఉదయం 9గంటల వరకు మహబూబ్‌నగర్ నూతన కలెక్టరేట్ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని డీఈవో రవీందర్ సూచించారు. ఈమేరకు సోమవారం అధికారులు, సమీక్షించారు. ఉపాధ్యాయుల ఖాళీల వివరాలను రాత్రి వరకు వెబ్‌సైట్లో ఉంచారు. ఈమేరకు నియామక పత్రాలు పొందిన అభ్యర్థులందరూ అపాయింట్‌మెంట్ ఆర్డర్, నాలుగు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, హాల్ టికెట్ తీసుకురావాలని తెలిపారు. కౌన్సెలింగ్ హాల్‌లోకి కేవలం అభ్యర్థిని మాత్రమే అనుమతిస్తారని తెలిపారు. కావునా ఉదయం 9గంటల వరకు బీడీవోసిలో హాజరుకావాలని సూచించారు. కార్యక్రమంలో సీఎంవో బాలు బైకాని, జీహెచ్ఎంలు, అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న డీఈవో రవీందర్

పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

● మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్రిబోయి

మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబర్ 14 ప్రభాతవార్త: పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయా లని మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్రిబోయి ఆదేశించారు. పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సోమవారం కలెక్టర్ కార్యాలయంలో సీసిఐ, మార్కెటింగ్, వ్యవసాయ శాఖ అధికారులతో సమా వేశం నిర్వహించారు.ఈ నెల 20 నుండి జిల్లాలో మహబూబ్‌నగర్, బాదేపల్లిలో జిన్నింగ్ మిల్లులను నోటిపై చేసి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు సిసిఐ, మార్కెటింగ్ అధికారులు తెలిపారు. 8నుండి 12 శాతం తేమ ఉంటేనే, సిసిఐ పత్తి కొనుగోలు చేస్తుందని, 8 శాతం తేమ ఉంటే క్వింటాలుకు రూ.7521 మద్దతు ధరకు కొనుగోలు చేయనున్నట్లు, 9 నుండి 12 శాతం తేమకు కొంత తగ్గించి నిర్ణయించిన మేరకు కొనుగోలు చేస్తుందని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మోహన్‌రావు, ఆర్‌డిఓ నవీన్, మార్కెటింగ్ అధికారి బాలమణి, సిపిఐ బ్రాంచ్ మేనేజర్ మహేశ్వర్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్రిబోయి

పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై సమీక్షించిన కలెక్టర్

నారాయణపేట టౌన్,అక్టోబర్14 ప్రభాత వార్త: జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచా యతీలలో పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో సమీక్ష జరిపారు. ప్రభుత నిబం ధన ప్రకారమే ఎల్ఆర్ఎస్ (లే అవుట్ రెగ్యు లరైజేషన్ స్కీం) దరఖాస్తులను పరిష్కరిం చాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాల వారిగా ఎక్కువ పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తు వివరాలను పంచాయతీ కార్యదర్శులు అడిగి తెలుసు కున్నారు. దజన్ల సంఖ్యలో దరఖాస్తులు ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయని ప్రశ్నించారు. వెంటనే పరిష్కరించేం దుకు కృషి చేయాలన్నారు. రెగ్యులరైజేషన్ దరఖాస్తును యాప్ ద్వారా పరిష్కరించే అంశంపై అధికారులతో చర్చించారు. రెగ్యులరైజేషన్ కోసం యాప్‌లో ఉన్న ఎంపికలను ఒక్కొక్కటిగా క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని ఆమె సూచించారు. ఎంపిఓలు పంచాయతీ కార్యదర్శులను సమన్వయం చేసుకుని రెగ్యులరైజేషన్ దరఖాస్తులకు పరిష్కారం చూపాలని, ఏమైనా అభ్యంతరాలు ఉంటే నిలిపివేయాలని తెలిపారు. ఈ సమీక్షలో జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ, ఎంపిడిఓ పావని, ఎంపిఓలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

జనగామ మైన్స్ ఏడిని సస్పెండ్ చేయండి

● చీఫ్ సెక్రెటరీకి జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఫిర్యాదు

జడ్చర్ల, అక్టోబర్ 14 ప్రభాతవార్త : ప్రైవేట్ సంస్థతో కుమ్మక్కై ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు రాకుండా చేసిన ప్రస్తుత జనగామ మైన్స్ ఏడీ విజయ్‌కుమార్‌పై తక్షణం చర్యలు తీసుకోవాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రెటరీకి ఫిర్యాదు చేశారు. సోమవారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో అనిరుధ్‌రెడ్డి ఈ ఉదంతం పూర్వాపరాలను వివరించారు. బాలానగర్ మండల కేంద్రంలోని సర్వే నంబర్ 118/పి కలిగిన భూమిలో వారాహి అనే ప్రైవేట్ సంస్థకు చెందిన వ్యక్తులు బయటి నుంచి భారీ స్థాయిలో మట్టిని తరలించుకుని వచ్చి అక్కడున్న పెద్దచెరువు కాల్వను పూడ్చివేసి దాని దిశను మళ్లించిన విషయంగా గత ఫిబ్రవరి నెలలో అనిరుధ్‌రెడ్డి స్వయంగా క్షేత్రస్థాయిలోకి మీడియాను కూడా తీసుకెళ్లి అక్కడ జరిగిన వ్యవహారాన్ని చూపించారు. ఈ నేపథ్యంలోనే అప్పట్లో మహబూబ్‌నగర్ జిల్లా మైన్స్ ఏడిగా పని చేస్తున్న విజయ్‌కుమార్ కూడా ఈ విషయంగా విచారణ చేసి అక్రమాలకు పాల్పడిన వారాహి సంస్థ అక్రమంగా మట్టి తరలింపునకు సంబంధించి ప్రభుత్వానికి రూ.5.12 కోట్లను సీనరేజ్ ఛార్జీలుగా చెల్లించాలని నోటీసులు ఇచ్చారు. అయితే విజయ్‌కుమార్‌కు మహబూబ్‌నగర్ నుంచి జనగామకు బదిలీ కాగా బదిలీపై వెళ్లిపోవడానికి ఒక్కరోజు ముందు విజయ్‌కుమార్ గతంలో తాను జారీ చేసిన ఉత్తర్వులను తానే రద్దు చేస్తూ వారాహి సంస్థ ఎలాంటి సీజరేజి ఛార్జీలను చెల్లించనవసరం లేదని చెబుతూ మొత్తం రూ. 5.12 కోట్లను మాఫీ చేశారు. సర్వే నంబర్ 118/పి లో ఉన్న మట్టి ఎక్కడి నుంచో తరలించుకుని వచ్చింది కాదని, అదంతా అక్కడే తవ్వి పోసిన మట్టి అని తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారని ఈ సందర్భంగా అనిరుధ్‌రెడ్డి తెలిపారు. అయితే ఈ అక్రమాలపై లోతుగా దర్యాప్తు చేయాలంటూ అనిరుధ్‌రెడ్డి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా జిల్లా కలెక్టర్ నలుగురు ఉన్నతాధికారులతో ఒక ఫోర్ మెన్ కమిటీని నియమించి ఈ వ్యవహారంపై విచారణ జరిపి సర్వే నంబర్ 118/పిలో ఉన్న మట్టి, అక్కడ పోసిన మట్టిరంగు వేర్వేరుగా ఉండడంతో అదంతా ఇతర ప్రాంతాల్లో తవ్వి అక్కడకు తరలించిందని నిర్ధారించారు.అక్రమంగా 1.67లక్షల టన్నుల మట్టిని తవ్వి తీసుకొచ్చారని అధికారులు గుర్తించారు. వారాహికి వత్తాసు పలికి తాను బదిలీ కావడానికి ఒక్కరోజు ముందు వారాహి సంస్థకు అనుకూలంగా ఉత్తర్వులిచ్చిన మైన్స్ ఏడి విజయ్‌కుమార్‌ను తక్షణం విధుల నుంచి సస్పెండ్ చేయాలని, వారాహి సంస్థ నుంచి గతంలో నిర్ణయించిన విధంగా రూ. 5.12 కోట్లను రాబట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

ముడా ఛైర్మన్‌కు అభినందనలు

లక్ష్మణ్ యాదవ్‌ను సన్మానిస్తున్న జర్నలిస్టులు

మహబూబ్‌నగర్,అక్టోబర్ 14 ప్రభాతవార్త: పాలమూరు రంగారెడ్డి ముద్దుబిడ్డ మృదుస్వభావి లక్ష్మణ్ యాదవ్ ముడా ఛైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా పాలమూరు యాదవ జర్నలిస్టు సంఘం తరపున శాలువా కప్పి పూల బొకేలతో అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కృష్ణ సూర్య న్యూస్ పేపర్ ఫొటోగ్రాఫర్ టిఎస్ న్యూస్ గోకులం వెంకటేష్ డిడి న్యూస్ ఛానల్ రిపోర్టర్ గోకులం రవికుమార్ మెట్రోన్యూస్ బ్యూరో వెంకటయ్య ఈనాడు స్టాప్ చంద్రశేఖర్, మాజీ ఆంధ్రజ్యోతి మేనేజర్ యాదయ్య, పలు ఛానల్లో ఫొటోగ్రాఫర్లు, రిపోర్టర్లు పాల్గొన్నారు.

అంజనేయులుగౌడ్‌కు మున్సిపల్ ఛైర్మన్ సంతాపం

భూత్పూర్,అక్టోబర్ 14,ప్రభాతవార్త: రిటైర్డ్ ఉపాధ్యాయుడు భూత్పూర్ మండలం పోతులమడుగు గ్రామానికి చెందిన టి అంజనేయులుగౌడ్ ఆది వారం రాత్రి మృతి చెందగా,విషయం తెల్సుకున్న భూత్పూర్ మున్సిపల్ ఛైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ పోతుల మడుగు గ్రామానికి వెళ్లి అంజనేయులు గౌడ్ భౌతికకాయానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి తన తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.అంజనేయులుగౌడ్ కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు.ఈ కార్యక్రమం లో ఛైర్మన్ వెంట బీఆర్ఎస్ నాయకులు మనెమోని సత్యనారాయణ,సత్తూర్ నారాయణగౌడ్, సత్తూర్ అశోక్‌గౌడ్,సత్తూర్ సురేష్‌గౌడ్,టి మురళి ధర్‌గౌడ్ తదితరులున్నారు.

అంజనేయులుగౌడ్ మృతదేహం వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న మున్సిపల్ ఛైర్మన్ బస్వరాజ్‌గౌడ్

హిందూ సంఘటితంతోనే దేశ రక్షణ

◆ దేశభక్తి పెంపొందించడమే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్
◆ ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత ప్రచారక్ లింగం శ్రీధర్‌జీ
◆ పేటలో వైభవంగా ఆర్ఎస్ఎస్ కార్యకర్తల కవాతు

నారాయణపేట టౌన్,అక్టోబర్ 14 ప్రభాతవార్త: హిందువుల సంఘటితంతోనే భారత దేశానికి రక్షణయని ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత ప్రచారక్ లింగం శ్రీధర్‌జీ అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శత వసంతాలు విజయదశమి సంబరాలు సోమవారం వైభవంగా జరిగాయి. సాయంత్రం పళ్ల హనుమాన్ మందిరం నుంచి వందలాది మంది ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పూర్తి గణవేశ్‌తో కవాతు ప్రారంభించి శివాజీనగర్, సరాఫ్‌బజార్, సెంటర్ చౌక్, మెయిన్‌రోడ్, వీరస వార్కర్ చౌరస్తా, సత్యనారాయణ చౌరస్తాల గుండా శ్రీ ఫంక్షన్ హాల్‌కు చేరుకుంది. కవాతు దారి పొడుగునా మహిళలు అడుగడుగునా హారతులు పట్టి పూలవర్షం కురిపించి ఆర్ఎస్ఎస్ కార్యకర్తలకు ఘనస్వాగతం భారత్‌మాతకు, శ్రీరామునికి జయ జయ ధ్వానాలు పలికారు. అనంతరం శ్రీ ఫంక్షన్ హాల్‌లో డాక్టర్ మల్లికార్జున్ అధ్యక్షతన జరిగిన సభలో ప్రాంత ప్రచారక్ లింగం శ్రీధర్‌జీ మాట్లాడుతూ భారతదేశం నాటి నుంచి నేటి వరకు ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నదని అన్నారు. దేశ రక్షణ దేశప్రజల చేతిలోనే ఉందని అన్నారు. ఇరుగు పొరుగు దేశాల్లో హిందువులు రక్షణ లేక అల్లాడుతున్నారని అన్నారు. అందుకు

ఆర్ఎస్ఎస్ కార్యకర్తల కవాతు

తాజాగా బంగ్లాదేశంలో జరిగిన హిందువులపై ఆలయాలపై జరిగిన దాడులే నిదర్శనం అన్నారు. కానీ భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న తరుణంలో కొన్ని దేశాలకు ముఖ్యంగా దేశంలోని కొన్ని శక్తులకు కంటగింపుగా ఉందన్నారు. దాంతో అంతర్గత శత్రువులు బాహ్య శత్రువులకన్నా అపాయకారులని అన్నారు. ఆ శక్తులునాటి నుంచి నేటి వరకు అదే పోకడ పోతున్నాయని అన్నారు. ఆనాడే గురూజీ, డా.బాలసాహెబ్ దేవరస్ గుర్తించి హిందువుల్లో సంఘటితం తీసుకురావడానికి, దేశభక్తి పెంపొందించడానికి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌ను స్థాపించారని తెలిపారు. కార్యక్రమంలో సంఘ్ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు,మహిళలు పాల్గొన్నారు.

ప్రజావాణిలో పురుగుల మందు తాగి

రైతు ఆత్మహత్యాయత్నం..

గద్వాల ప్రతినిధి అక్టోబర్14 ప్రభాతవార్త: అల్లంపూర్ నియోజకవర్గం, ఐజా మండలము, గుడిదొడ్డి గ్రామానికి చెందిన రైతు పరశురాముడుకు సర్వే నంబర్ 321లో 5 ఎకరాల భూమిని ఇదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు కబ్జా చేశారని. ఇట్టి విషయాన్ని ఐజా తాసిల్దార్‌కు, జిల్లా కలెక్టర్‌కు పలు సందర్భాలు ఫిర్యాదు చేసినప్పటికీ ఎవరు కూడా పట్టించుకోకపోవడంతో సోమవారం రోజు కలెక్టర్ కార్యాలయం ప్రజావాణి ముందు రైతు పరశురాముడు తన వెంట తెచ్చుకున్న పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించాడు. అక్కడే ఉన్న పోలీసులు గమనించి రైతు పరశురాముడు ను హాస్పిటల్ కు తరలించారు. వివరాల్లోకి వెళితే... ఐజా మండలము, గుడిదొడ్డి గ్రామం. యాపదిన్నె శివారులో గల మా తండ్రి వడ్డే సవరన్న కు సంబంధించిన 5ఎకరాల భూమిని ఆయన కుమారులము అయిన మేము వడ్డే పరశురాముడు వడ్డే తిమ్మప్ప, వడ్డే కృష్ణ ముగ్గురు అన్నదమ్ములకు సర్వే నంబర్ 321 లో 5 ఎకరాల భూమి ఉండడంతో అట్టి భూమిని సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని తెలిపారు. ఇట్టి భూమిని మా తండ్రి వడ్డే సవరన్న పేరు మీద 1986 సంవత్సరంలో 5 ఎకరాల గౌటాన్ పొలము భూమిని ప్రభుత్వం వారు ఇచ్చరన్నారు. ఇట్టి భూమిని మా తండ్రి బ్రతికి ఉన్నప్పటి నుంచి నేటి వరకు మేమే సాగు చేసుకుంటూ వస్తున్నామని తెలిపారు. ఇట్టి భూమిపై ఆధారపడి మా కుటుంబ అంతా జీవనం సాగిస్తుందని తెలిపారు. కొన్ని సంవత్సరాల క్రితం బ్రతకడానికి ఆంధ్రప్రదేశ్ లోని కడప ప్రాంతానికి వలప వెళ్లి తిరిగి మళ్లీ స్వగ్రామానికి వచ్చామని అప్పటికే మా భూమి చుట్టుపక్కల పొలం వారు మా భూమిని ఆక్రమించుకొని మమ్ములను రకరకాల ఇబ్బందులకు గురి చేస్తూ దాడులకు పాల్పడుతున్నారన్నారు. ఇట్టి విషయంపై పోలీస్ కంప్లైంట్ ఇచ్చామని, అనేక సందర్భాలు జిల్లా కలెక్టర్ కు, ఐజా మండలం తాసిల్దార్ కు ఫిర్యాదు చేశామని న్యాయం చేయమని కోరామని అయినా వాళ్లు మా భూమిని ఆక్రమించిన వారు రాజకీయ బలం, డబ్బు బలం ఉండడంతో మాకు న్యాయం జరగకుండా చేశారని వారు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. మా భూమిని ఆక్రమించుకున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. మా కుటుంబం అంతా దినసరి కూలీలుగా పని చేసుకుంటూ బత్రుకుతున్నామని మా భూమిని ఆక్రమించిన మా గ్రామానికి చెందిన వారు లోకేశ్వర రెడ్డి. చాకలి గోవిందమ్మ, సత్యారెడ్డి, చాకలి శంకరన్న, కే.ఎల్లారెడ్డి వీరందరూ మా భూమిని లాక్కొని మమ్ములను ఇబ్బందులు పెడుతున్నారని వడ్డే పరశురాముడు, వడ్డే తిమ్మప్ప, వడ్డే కృష్ణ తెలిపారు. మా తండ్రి భూమి మా

గద్వాల కలెక్టరేట్ ఎదుట పురుగుల మందు తాగిన రైతు పరశురాముడు, కుటుంబ సభ్యులు

అన్నదమ్ములకు సంబంధించిన ఇట్టి 5 ఎకరాల భూమిని ఇదే గ్రామానికి చెందిన పైన పేర్కొన్న వ్యక్తులు కబ్జా చేయడంతో పలుమార్లు అధికారుల చుట్టూ తిరిగిన పట్టించుకోకపోవడంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించాడు అని తెలిపారు. పురుగుల మందు తాగిన రైతు పరశురాముడిని పోలీస్ వాహనంపై హాస్పటల్‌కు తరలించిచికిత్స అందిస్తున్నారు.మా భూమి మాకుఇప్పించాలంటూ మాకు న్యాయం చేయలంటూ వడ్డే పరుశరాముడు, వడ్డే తిమ్మప్ప, వడ్డే కృష్ణ కుటుంబ సభ్యులు హైదరాబాద్ ప్రజా దర్బార్‌ను కూడా ఆశ్రయించినట్లు తెలిపారు. అంతేకాకుండాగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు, రెవెన్యూ శాఖమంత్రి సీతక్కకు,ముఖ్య మంత్రి ప్రజా దర్బార్‌కు ఈ విషయంపై వినతి పత్రాలు అందిం చామని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ ను అధికారులను, వేడుకుంటున్నామని తెలిపారు. హాస్పటల్లో చికిత్స పొందుతున్న వడ్డే పరశురాముడు పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది జులై 1,2024 రోజున గద్వాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో కూడా రైతు పరశురాముడు తమ భూమినిచుట్టుపక్కల పొలంవారుఆక్రమించుకున్నారని న్యాయంచేయాలంటూ ప్రజావాణి కార్యక్రమంలో పురుగులమందు తాగిన విషయం అందరికీ తెలిసిందే. అయితే నాటి నుంచి నేటి వరకు అధికారుల చుట్టూ తిరినప్పటికీ ఫలితం దక్కకపోవడంతో మనస్థాపానికి గురైన రైతు పరశరాముడు మరో మారు అక్టోబర్ 14 సోమవారం రోజు ప్రజావాణి కార్యక్రమంలో తనతో పాటు తెచ్చుకున్న పురుల మందు తాగేందుకు ప్రయత్నించగా అక్కడ ఉన్న పోలీసులు వారించిపురుగుల మందుడబ్బాను లాక్కొనిరైతు పరశురాముడుని పోలీస్ వాహనంలో హాస్పిటల్ కు తరలించారు. ఆయన పరిస్థితి నిలగడగా ఉన్నది అని కుటుంబ సభ్యులు తెలిపారు.

నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన వ్యక్తి ప్రేమయ్య

◆ కొత్తకోటలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం ◆ బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగేంధర్ గౌడ్

కొత్తకోట అక్టోబర్ 14 ప్రభాతవార్త : నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన వ్యక్తి ఎస్ఆర్ ప్రేమయ్య అని బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ అన్నారు. ఇటీవలే అకాల మరణం చెందిన ప్రేమయ్య సంస్మరణ సభ సోమవారం కొత్తకోటలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రాచాల ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధ్యానరత్న అవార్డు గ్రహీత ప్రేమయ్య మృతి బాధాకరమని ,కడ్తాల్ మహేశ్వరం మహా పిరమిడ్ ట్రస్ట్ జీవితకాల సభ్యుడిగా ఉన్న ప్రేమయ్య గతంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి శ్రమశక్తి అవార్డును కూడా పొందాడని గుర్తు చేశారు. అయన బ్రతికినంత కాలం స్వేచ్ఛ,సమానత్వం కోసంపోరాటం చేశారని, చివరి శ్వాస వరకు ప్రజల మధ్య ఉంటూ, ప్రజాసేవకుడిగా గుర్తింపు పొందిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఆయనకు రాజకీయంగా ఎన్నో పదవులు అనుభవించే అవకాశం వచ్చినప్పటికి వాటిని సున్నితంగా తిరస్కరించారని, ఎల్లప్పుడూ పేద వర్గాల అభ్యున్నతి కోసమే పరతపించేవారన్నారు. మేము కూడా అయన నుంచి స్ఫూర్తి పొందిన వాళ్ళమే అని, ఆయన ఆశయ సాధన కోసం పనిచేస్తామని

ప్రేమయ్యకు నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

అన్నారు. పేద వర్గాల అభ్యున్నతికై నిరంతరం కృషి చేసిన ప్రేమయ్య విగ్రహాన్ని అందరి సహకారంతో కొత్తకోటలో ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రేమయ్య కుటుంబ సభ్యులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయేజ్, మిషేక్, ప్రసాద్,మహేందర్ నాయుడు, బిఆర్ఎస్ నాయకులు సత్యం యాదవ్, ఉపాధ్యాయ సంఘం నేత భక్తరాజ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి

● ఎమ్మెల్యే బండ్ల కృష్ణామోహన్‌రెడ్డి ● రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

గద్వాల అక్టోబర్ 14 ప్రభాతవార్త : జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో నందు 68 వ ఎస్ఎఫ్ జి అండర్ 14 రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణా మోహన్ రెడ్డి ప్రారంభించారు. రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్ గెలుపొందిన వారికి ఇండియా టీమ్ లో ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగం లో కూడా నైపుణ్యం పొంది ఉండాలి క్రీడల వల్ల మనకు మానసికంగా శారీరకంగా దృఢత్వాన్ని పెంచుతుందన్నారు. క్రీడలో వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయనీ, ప్రతి ఒక్కరు క్రీడలలో మంచి నైపుణ్యత ను సాధించాలన్నారు. నేడు జరగబోయే రాష్ట్ర స్థాయి టోర్నమెంట్లో పాల్గొని క్రీడలను ఇజయవంతంగా ప్రదర్శించాలని కోరారు. రాష్ట్ర లో నుండి భవిష్యత్తులో అంతరాష్ట్ర టోర్నమెంట్ లో కూడా గద్వాల చెందిన క్రీడలు క్రీడా నైపుణ్యాత ను ప్రదర్శించి గద్వాల ప్రాంతానికి మంచి పేరు ప్రతిష్టలు వచ్చే విధంగా కృషి చేయాలనీ భవిష్యత్తులో మంచి క్రీడాకారులుగా ఎదగాలని కోరారు. ప్రతి ఒక క్రీడాకారులు గెలుపు ఓటమి సమానంగా స్వీకరించాలనీ

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే

ఓటమి విజయానికి నాంది అని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణా రెడ్డి, జి. వేణుగోపాల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురవ హనుమంతు, కౌన్సిలర్ మురళి, రిజ్వాన్ సింగిల్ విండో డైరెక్టర్ రఘు కుమార్ శెట్టి, నాయకులు గోవిందు, సతీష్, ఉరుకుందు, కురుమన్న, లక్ష్మన్న, ధర్మ నాయుడు, కిరణ్, రాజు, పూడూరు చిన్నయ్య, క్రీడాకారులు , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రధాన మంత్రి భీమాయోజన అమలుపై బ్యాంకర్లు నిర్లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

మరుగుదొడ్లు,వాటి మరమ్మత్తులకు ప్రతిపాదనలు ఇవ్వాలని, ఎంపీ నిధులు మంజూరు చేసి మరుగుదొడ్లు నిర్మాణాలు,మరమ్మత్తులు పూర్తి చేయిస్తామని సూచించారు. అనంతరం విద్యా, వైద్యం, గ్రామీణ అభివృద్ధి శాఖ, మిషన్ భగీరథ, పౌర సరఫరాల శాఖ, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖపై సమీక్ష నిర్వహించారు. అన్ని గురుకుల పాఠశాలల్లో ఉన్న విద్యార్థుల ఖాళీలను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచాలని, జీరో ఎన్రోల్మెంట్ ఉన్న పాఠశాలల్లో విద్యార్థులను నమోదు చేయించడానికి దిశ సభ్యులకు బాధ్యతలు అప్పగించారు. వనపర్తి జిల్లా నుండి మిల్లర్లు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు ఇవ్వాల్సిన బియ్యం పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బియ్యం ఇవ్వని మిల్లర్ల నుండి డబ్బులు వసూలు చేయాలని సూచించారు. విద్యుత్ శాఖపై సమీక్ష నిర్వహిస్తూ జిల్లాలో ఇళ్లపై నుండి వెళుతున్న విద్యుత్ తీగలు తొలగింపు, కొత్త ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ సబ్ స్టేషన్ లో అవసరం పై పూర్తి నివేదిక ఇవ్వాలని విద్యుత్ శాఖ ఎస్.ఈ ను ఆదేశించారు. బి.ఎస్.ఎన్.ఎల్ శాఖ సమీక్ష సందర్భంగా జిల్లాలో సెల్‌ఫోన్ సిగ్నల్‌కు సమస్య కాకుండా కొత్త సెల్ టవర్లకు ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో దాదాపు అన్ని శాఖలపై సంక్షిప్త సమీక్ష నిర్వహిం చారు. అక్టోబర్ 22 న నాగర్‌కర్నూల్ జిల్లాలో నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ ఒక రోజు షాప్ ఉంటుందని వనపర్తి జిల్లా సంబంధిత అధికారులు సైతం పాల్గొని వర్క్ షాప్ ను విజయవంతం చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ సంక్షేమ శాఖల ద్వారా సబ్సిడీ రుణాల గ్రౌండింగ్ పై నివేదిక ఇవ్వాలని, అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో స్థానిక శాసన సభ్యులు తూడిమేఘారెడ్డి,దేవరకద్ర శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి, డి.సి.సి.బి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, మైనార్టీ బోర్డు చైర్మన్ ఒబెదుల్ల కొత్వాల్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్,దిశ కమిటీ సభ్యులు కే.విరయ్య,గంధం ఆంజనేయులు, చిన్నమ్మ థామస్, వెంకటేష్,శంకర్‌నాయక్, ధనలక్ష్మి, బి.ఆర్డీఏ పి.డి ఉమాదేవి,జిల్లా అధికారులు, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ ,కిషోర్ పాండే,బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంతోషమే నా సంతోషం..

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పడిన 10 నెలల కాలంలోనే నాగర్‌కర్నూల్ ప్రజలు సంతోషంగా ఉంటేనే నేను సంతోషంగా ఉంటానని, తవ్వి వదిలిపెట్టిన సీసీ రోడ్లకు ప్రొసిడింగ్ తీసుకోవడమేదాపు నాగర్‌కర్నూల్ పట్టణంలోని సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.7కోట్లను మంజూరు చేయడం జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఈశ్వర్ కాలనీలో శ్రీ చైతన్య పాఠశాల, ప్రిజం రెండు పాఠశాలల విద్యార్థులు దాదాపు 1500 మంది విద్యార్థులు చదవడంతో చిన్న పాటి వర్షానికి విద్యార్థుల తల్లిదండ్రులు వాహనాలపై వెళ్లాలంటే ఒక నరయాతనంగా ఉందని కౌన్సిలర్ తీగల సునేంద్ర తన దృష్టికి తీసుకొని రావడంతో విద్యార్థుల తల్లిదండ్రులకు ఇలాంటి ఇబ్బంది కలుగకుండా నేడు కోటి రూ॥ల ఖర్చుతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి అన్నారు. తన 20 ఏళ్ల వైద్య వృత్తిని వదులుకొని ప్రజలకు సేవచేయడానికి రాజకీయంలోకి వచ్చానే తప్ప డబ్బులు సంపాదించుకోవడానికి కాదని, నా చివరి శ్